మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
గురువారం | 23 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 7

## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే, జడ్పీ చైర్ పర్సన్



మెట్‌పల్లి, ఫిబ్రవరి 22 ( మనం న్యూస్)ః జగిత్యాల జిల్లాకు ఇటీవల బదిలీపై వచ్చిన కలెక్టర్ యాస్మిన్ భాషను బుధవారం కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జడ్పీ చైర్‌పర్సన్ దావసంతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రమాదం నీడన ప్రయాణికులు

- పట్టించుకోని అధికారులు
- కూలడానికి సిద్ధంగా ఉన్న పాత బస్టాండ్ ఎలివేషన్ వాల్
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని మున్సిపల్ అధికారులు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 22, (మనం న్యూస్): సిరిసిల్ల పాత బస్టాండ్ లో ప్రయాణికులు ప్రమాదం నీడన సేద దీరుతున్నారు. ఎప్పుడు కూలుతుందో తెలియని ఎలివేషన్ వాల్ కింద భయం గుప్పెట్లో దుకాణదారులు వ్యాపారాలు చేసుకుంటున్నారు. పాత బస్టాండ్ ఎలివేషన్ వాల్ కూలడానికి సిద్ధంగా ఉందని చాలాసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. వ్యాపారాలు మానుకోలేక భయం నీడలోని తమ వ్యాపారాలు చేసుకుంటున్నారు. సిరిసిల్ల పట్టణంలోని అత్యంత రద్దీగా ఉండే పాత బస్టాండ్ లో పూర్తి శిథిలావస్థలో ఉన్న ఎలివేషన్ వాల్ కూలితే ప్రయాణికులు మృత్యువాత పడే అవకాశం ఉందని భయపడుతున్నారు. వివరాల్లోకి వెళితే సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహణలో ఉంది. పాత బస్టాండ్ లోని షాపింగ్ కాంప్లెక్స్ అద్దెను మున్సిపల్ అధికారులే వసూలు చేస్తారు. అయితే అద్దె రూపంలో లక్షలాది రూపాయలు దండుకుంటున్న మున్సిపల్ అధికారులు భవన నిర్వహణను మాత్రం విస్మరించారు. పాత బస్టాండ్ భవనానికి అవసరమైనప్పుడు మరమ్మత్తులు చేయించక పోవడంతో బస్సులు నిలిచే వైపు నిర్మించిన ఎలివేషన్ గోడ కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. ఈ విషయం ఆర్టీసీ అధికారులు మిగతా 2లో..

# ఆలయాన్ని తీర్చిదిద్దుతాం

- అద్భుత క్షేత్రంగా రేకుర్తి లక్ష్మినరసింహస్వామి
- నెల రోజుల్లో నిర్మాణం పూర్తి చేసి భక్తులకు అందుబాటులో ఉంచుతాం

: మంత్రి గంగుల కమలాకర్



కొత్తపల్లి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా రేకుర్తిలోని శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని అద్భుత క్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. నెల రోజుల్లో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి, భక్తులు దర్శనం చేసుకునే విధంగా అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. బుధవారం ఆలయ పునరుద్ధరణ పనులను పరిశీలించి ఆయన పనుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ సమైక్య పాలనలో నిరాదరణకు గురైన ఆలయాల పునరుద్ధరణకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ఈ నెల 24న ఆలయ గోపురం, గడప కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ప్రాచీన ఆలయాలకు పూర్వవైభవానికి తీసుకువస్తామన్నారు. ఇందుకోసం ఎన్ని కోట్లైనా ఖర్చు పెట్టేందుకు వెనుకాడబోమన్నారు. రేకుర్తిలోని లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయాన్ని యాదాద్రికి ధీటుగా గొప్పక్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. వెయ్యి సంవత్సరాల క్రితమే ఇక్కడ స్వామి వారు శంఖు చక్రాలతో... సుదర్శన చక్రం కూడా స్వయంభువుగా వెలిసిన మహిమాన్వితమైన ఆలయమన్నారు. గతంలో ఇక్కడి స్వామి వారిని దర్శించుకునేందుకు కనీసం మెట్ల మిగతా 2లో..

# నిజాం నిరంకుశత్వానికి వారసులు ఎంఐఎం నాయకులు

**- ఓవైసీకి దమ్ముంటే కరీంనగర్ నుంచి పోటీ చేయాలి**

**: బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అప్సర్ పాషా**



కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): నాటి నిజాం రజాకర్ల నిరంకుశత్వానికి వారసులుగా ఎంఐఎం నాయకులు వ్యవహరిస్తున్నారని, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కంటే సొంత ఎజెండా, రాజకీయ లక్ష్యాలతో రాజకీయాలకు పాల్పడుతున్నారని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అప్సర్ పాషా విమర్శించారు. ఇటీవల ఆ పార్టీ నాయకులు కరీంనగర్‌లో చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనమన్నారు. ఓవైసీ సోదరులకు దమ్ముంటే కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీలో నిలవాలని సవాలు విసిరారు. బుధవారం కరీంనగర్‌లోని ప్రెసభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంఐఎం స్వార్ధ రాజకీయాల కోసం పాకులాడుతుంది తప్ప మైనార్టీల సంక్షేమం కోసం ఏనాడు ఆలోచన చేయలేదని విమర్శించారు. ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులొత్తే వారికోసం పాకులాడుతుందని, ఆ పార్టీ వల్ల మైనార్టీలకు చేకూరిన ప్రయోజనం ఏమీ లేదన్నారు. ఎంఐఎం నాయకులు అధికార పార్టీ అండదండలతో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మైనార్టీ వర్గాల సంక్షేమం కంటే ఎంఐఎం పార్టీ సంక్షేమం కోసమే ఆ పార్టీ నేతలు ఎక్కువగా ఆలోచిస్తారని, మైనార్టీ ఓట్లతో పబ్బం గడుపుకోవడం రాజకీయ అవసరాలు తీర్చుకోవడం తప్ప ముస్లిం సమాజానికి ఇన్నేళ్లుగా ఒరగబెట్టింది ఏమీ లేదని అప్సర్ పాషా ఆరోపించారు. కరీంనగర్ ఎంఐఎం నేతలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే విధంగా పలు వ్యాఖ్యలు చేయడంపై ఆయన మండిపడ్డారు. ఎంఐఎం నేతలు చట్టాలు అతిక్రమించేలా వ్యవహారించినా కెసిఆర్ సర్కార్ చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో ఆ పార్టీ శ్రేణులు మరింత రెచ్చిపోతున్నారని తెలిపారు. కరీంనగర్‌లో కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఎంఐఎం తన స్థాయిని మరిచి మాట్లాడుతుందని , ఆ పార్టీ నాయకులకు దమ్ముంటే రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ నుండి పోటీ చేయాలని, కార్పొరేషన్ లో అన్ని స్థానాలకు నుండి పోటీ చేయాలని ఆయన సవాలు విసిరారు. ఎంఐఎం నేతల మాటల గారెడిని మైనార్టీ సమాజం నమ్మే పరిస్థితి లేదన్నారు. కరీంనగ ర్‌లో తమకు తాము అతిగా ఊహించుకుంటున్న ఎంఐఎం నేతలకు కర్రు కాల్చి వాతపెట్టే సమయం త్వరలోనే వస్తుందన్నారు. మైనార్టీలను సంఘటితపరిచి ఎంఐఎం చేస్తున్న మోసాలను వివరిస్తూ కరీంనగర్ నుండి ఎంఐఎం పార్టీని తరిమి కొట్టడానికి బిజెపి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మీర్ యాకూబ్ ఆలి, మొహమ్మద్ మజీబ్, బిజెపి జిల్లా మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ సమీ పర్వేజ్, నాయకులు బల్బీర్ సింగ్, ఈయనత్ అలీ, మొహమ్మద్ సమీ, హఫీజ్, సాబీర్, అహ్మద్, ఫయాజ్, అల్తాఫ్, షహజాద్, సైద్, అయ్యుబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి



వీణవంక-ఫిబ్రవరి 22 (మనం న్యూస్): మండలంలోని కొండపాక గ్రామం నుండి అక్రమ ఇసుక రవాణా సాగిస్తున్నారని దానిని వెంటనే అరికట్టాలని తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు అన్నారు. బుధవారం వారు మండల కేంద్రంలో మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాతో భూగర్భజాలాలు అండుగంటిపోతాయని, రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయని,రైతులు వేసిన పంటలు దెబ్బతింటున్నాయని పలుమార్లు రైతులు ఆయా గ్రామాల ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పొంతన లేని సమాధానం చెప్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు ఈ రోజు గ్రామాన్ని సందర్శించడం జరిగిందని, ఈ అక్రమ ఇసుకరవాణా,డంపింగ్ లపై జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు.

## దళితబంధు రెండవ విడత వేగవంతం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాహెబ్‌హుస్సేన్**



వీణవంక-ఫిబ్రవరి22 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అందించే దళితబంధు రెండవ విడతను వేగవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి. సాహెబ్‌హుస్సేన్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం దళితబంధు పథకాన్ని అమలు చేయడానికి పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఎంచుకుందని కానీ మినీడైయిరి, రిటైల్‌షాపులు యూనిట్స్ లబ్ధిదారులకు మాత్రం ప్రభుత్వం 50శాతం నిధులు మాత్రమే మంజూరుచేయడం జరిగిందని గుర్తు చేశారు. పూర్తి స్థాయిలో దళితబంధు డబ్బులు రాక షాపులు నిర్వహించుకుంటున్న లబ్ధిదారులు అరకొర సరుకులతో వ్యాపారాలు నడుపలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. క్లస్టర్ అధికారులు లబ్దిదారులను రెండవ విడతకు ఎంపిక చేయడానికి వారి మొదటి విడత కు సంబంధించిన పూర్తి వివరాలను దళితబంధు యాప్‌లో నమోదు చేసినప్పటికి నెలలు గడుస్తున్న అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎంపిడిఓ కార్యాలయం చుట్టూ లబ్ధిదారులు చెప్పులరిగేలా తిరుగుతున్నా రెండవ విడతపై ఎలాంటి సమాచారం లేకపోవడంతో వారు వాపోతున్నారని, దళిత బంధును క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి అధికారుల నుండి నిస్సహాయత స్పష్టమవుతుందన్నారు. ఇకనైనా ప్రభుత్వం దళితబంధు పథకంపై దృష్టిసారించి వెంటనే రెండవ విడతను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

## ఎల్ ఓసిని అందించిన ఓరుగంటి ఆనంద్



ఇల్లంతకుంట, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన దోనపాటి వరలక్ష్మి అనే మహిళ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఆమె వైద్య ఖర్చుల కొరకు లక్షా యాబై వేల రూపాయల ఎల్ ఓసి పత్రాన్ని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ అందించారు. బుధవారం ఆస్పత్రికి వెళ్లిన ఆయన బాధితురాలి కుటుంబ సభ్యులకు ఎల్ ఓసి అందజేసి, వరలక్ష్మి ఆరోగ్య పరిస్థితులను గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఓరుగంటి యువసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం నీడన ప్రయాణికులు



మొదటి పేజీ తరువాయి..

గుర్తించినప్పటికీ భవన నిర్వహణ తమ పరిధిలోకి రాదన్న కారణంతో పట్టించుకోవడం మానేశారు.అద్దె వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు మాత్రం ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎలివేషన్ వాల్ మరమ్మతులు చేయించలేదు. దీంతో స్లాబ్ నుండి పూర్తిగా విడిపోయిన ఎలివేషన్ వాల్ గాలిలో వేలాడుతూ ప్రమాదకరంగా మారింది. ఎలివేషన్ వాల్ కింద హోటల్, జ్యూస్ స్టాల్ ,పూల దుకాణాలు ఉండటంతో నిత్యం వేలాది మంది ప్రయాణికులు ఈ షాపుల సేవలు వినియోగించుకుంటారు. అయితే ఎప్పుడు కోలుతుందో తెలియకుండా ప్రమాదకరంగా మారిన ఎలివేషన్ వాల్ ప్రయాణికుల పాలిట ముఖ్య పాశం గా మారనుందని భయాందోళనలు వ్యక్తులమైతున్నాయి. ఫస్ట్ ఫ్లోర్ కు రక్షణగా కట్టిన ఈ గోడ వర్షపు నీటికి నాని, ఇనుప చువ్వలు తుప్పు పట్టి, స్లాబ్ నుండి విడిపోయి కూలడానికి సిద్ధంగా ఉంది. బస్సుల హారన్ లకు సైతం గోడ నుండి సిమెంటు పెల్లలు కిందికి రాలుతుండడంతో ప్రయాణికులు వ్యాపారస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఈ ఎలివేషన్ గోడ ను తొలగించి కొత్త గోడను నిర్మించాల్సి ఉంది. లేకుంటే అధికారుల నిర్లక్ష్యం ఖరీదు ప్రయాణికుల, వ్యాపారస్తుల ప్రాణాలుగా మారే అవకాశం ఉంది.

## కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



కొత్తపల్లి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): కరీంనగర్ రూరల్ మండలం ము గ్ధుంపూర్ నుండి ఎల్లబోతారం మీదుగా నగునూరు రోడ్డు నిర్మాణం పనుల్లో నిబంధన లకు విరుద్ధంగా వ్యవహరి స్తోన్న కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టాలని కోరుతూ బండి మల్లన్న యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం కలెక్టర్ కర్ణన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మల్లన్న యాదవ్ మాట్లాడుతూ నక్షలోని డిజైన్ మార్చిన కాంట్రాక్టర్ పలు అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అవకతవకలపై ఆధారాలతో సహా వివరాలను కలెక్టర్‌కు అందించినట్లు తెలి పారు. గ్రామంలో హరితహారం కింద పోసిన ఎర్రమట్టిని కూడా కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం పనులకు వినియోగిస్తున్నాడని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ తీరుపై సమగ్ర విచారణ జరిపి బిల్లులు నిలిపివేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## అద్భుత క్షేత్రంగా రేకుర్తి

## లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని తీర్చిదిద్దుతాం

మొదటి పేజీ తరువాయి..

మార్గం లేక భక్తులు ఇబ్బందులు పడే పరిస్థితులుండేవన్నారు. తాను తొలిసారిగ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత... అలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టిని సారించానన్నారు. సిఎం కెసిఆర్ సహకారంతో సాంకేతిక సమస్యలను పరిష్కరించి ముందుకు సాగి అలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు 20 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్డు నిర్మాణంతో పాటు ఆలయాన్ని నిర్మించామన్నారు. ఆందుబాటులో ఉన్న నిధులన్నింటితో ఆలయాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్లు ఎదుల్ల రాజశేఖర్, సుదగోని మాధవి కృష్ణ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కార్పొరేటర్లు వి. రాజేందర్ రావు, తోట రాములు, గుగ్గిళ్ల జయశ్రీ. ఏఈ రమణ రెడ్డి , మాజీ సర్పంచ్ నందెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబుల్ కలాం వర్ధంతి




కరీంనగర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): మౌలానా అబుల్ కలాం ఆజాద్ 65వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అఖిల్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా దేశంలో అనేక రకాల సంస్కరణలను తీసుకువచ్చిన మహనేత అబుల్ కలాం అన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయాల మేరకు నేడు విద్యావ్యవస్థ ఎదిగి ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా అభివృద్ధి చెందిందన్నారు. అబుల్ కలాం ఆజాద్ ఆశయాల మేరకు, ఆయన అడుగుజాడల్లో నేటి యువత నడుచుకోవాలని పొన్నం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నాయకులు వైద్యుల అంజన్ కుమార్, మేనేని రోహిత్ రావు, సయ్యద్ కమురుద్దీన్, నిహాల్ అహ్మద్ ,శ్రావణ్ నాయక్, పులి అంజనేయులు గౌడ్, షబానా మహమ్మద్, హైమద్, ఇర్ఫాన్, హనీఫ్, వసీం, ఫిరోజ్, కరీం, బాలబద్రి శంకర్, బొబ్బిలి విక్టర్, సలీముద్దీన్, ఇన్నారెడ్డి, మన్నె జీవన్, శకుంతల, ముల్కల కవిత, సరస్వతి, కంకణాల అనిల్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## షీటీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు



కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): జిల్లాలోని వాంకిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు షీటీం ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జి సునిత మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలపై హింస, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ ల గురించి అవగాహన కల్పించారు. హింస, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైంలకు గురి అయినట్లయితే షీ టీమ్ ను సంప్రదించాలని సూచించారు. అత్యవసర సమయంలో 100కు కాల్ చేయాలని, షీ టీం నంబరు 8712670564లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ , ఉపాధ్యాయులు నిర్మల, ఆసిఫాబాద్ షి టీం సభ్యులు స్వప్న, శ్రీలతతో పాటు పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### తెలంగాణ అకాడమి ఫోర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీకాంత్ సింహ



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 22,(మనం న్యూస్) : విద్యార్థులు నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ అకాడమి ఫోర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీకాంత్ సింహ అన్నారు. బుధవారం మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కందుకూరి శంకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే పట్టుదల, కృషి ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి కంప్యూటర్ సైన్స్‌లో వస్తున్న మార్పులను తెలుసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విభాగాల్లో సాంకేతిక వృద్ధి సమాజ శ్రేయస్సుకు ఎంతో దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు టాస్క్ ద్వారా మెరుగైన నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కెప్టెన్ కె. రవీంద్రబాబు, అధ్యాపక సమన్వయకర్త పవన్‌కుమార్, సంజీవరాజు, రిజిస్ట్రార్ పి. వెంకటయ్య, వివిధ విభాగాధిపతులు తదితరులు ఉన్నారు.

## ఎంపీపీపై అవిశ్వాస తీర్మాణం



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 22,(మనం న్యూస్) : హుజూరాబాద్ ఎంపీపీ ఇరుమల్ల రాణిపై బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మాణాన్ని రూపొందించి బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ మండల పరిషత్ సమావేశానికి సమావేశాలు, అజెండాపై ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్వహించేవారని తెలిపారు. అంతేకాకుండా జరగబోయే అభివృద్ధిపై ఎజెండా అంశాలను ఎంపీటీసీ సభ్యులను తెలియపరచకుండా ఏకపక్ష నిర్ణయాలను తీసుకున్నారని ఆరోపించారు. ఎంపీపీ భర్త వైస్ చైర్ పర్సన్ సీట్లో కూర్చొని అన్ని విషయాల్లో కలుగజేసుకొని ఎంపీటీసీల నిధులు ఎవ్వరికి ఇవ్వకుండా ఎంపీపీ భర్తే కాంట్రాక్టర్లతో పనులు చేసుకుంటూ కమిషన్లు దండుకున్నారని తెలిపారు. అక్రమ విధానాల వల్ల డబ్బు దోచుకునే విధానాల వల్ల ఎంపీటీసీ సభ్యులందరూ ఇబ్బందులకు గురై ఎంపీపీపై అవిశ్వాస తీర్మాణం పెట్టినట్లు తెలిపారు.

## కస్తూర్బా విద్యార్థినీలకు బహుమతులు ప్రధానం



వీణవంక-ఫిబ్రవరి 22 (మనం న్యూస్): మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలను పాఠశాల ప్రత్యేక అధికారిణి ఎలిగేటి లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ విద్యార్థినీలకు తెలుగు భాష గొప్పతనం తెలిపే పాటలు, జానపద నృత్యాలు,పద్యపఠనం పోటీలు, ఉపన్యాసం, కవుల పరిచయాలు, ఏకపాత్రాభినయం,కవితలు ఛందస్సు, అలంకారాలు, మొదలగు కార్యక్రమాలు ఏర్పాటు చేయగా విద్యార్థినీలందరూ ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. వివిధ కార్యక్రమాలలో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థినీలకుబహుమతులు ప్రధానం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ బృందం విద్యార్థినీలు పాల్గొన్నారు.

## శ్రీవారి శాశ్వత కళ్యాణానికి నగదు అందజేత



వీణవంక-ఫిబ్రవరి 22 (మనం న్యూస్): మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో గల శ్రీ పద్మావతి..శ్రీ గోదాసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం పాకాల లక్ష్మారెడ్డిర మాదేవి ల కుమారుడు పాపిరెడ్డి స్వాతి దంపతుల కుమార్తె వామికకుఅన్నప్రాసన కార్యక్రమాన్ని అర్చకులు సంతోష్‌చార్యుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా తాము కోరుకున్న కోర్కెలు స్వామివారు తీర్చారని, శ్రీ వేంకటేశ్వరస్వామి శాశ్వత కళ్యాణానికి 100116రూపాయలను ఆలయానికి సమర్పించారు. మీ కుటుంబసభ్యులకు స్వామివారు ఎల్లప్పుడు ఆ యురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తు ఆలయ కమిటీ తరుపున చైర్మన్ గాదె రమణారెడ్డి ధన్యవాదాలు తెలిపి వారికి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి శాలువాతో సన్మానించారు.

## గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి




కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయితీ కార్మికులు, సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిలుకూరి వాసుదేవరెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు 13 వందల మంది గ్రామ పంచాయితీ కార్మికులు పారిశుద్యం, వీధి దీపాల నిర్వహణ, వాటర్ సప్లయి, కారోబార్, బిల్ కలెక్టర్లు, ఆఫీస్ నిర్వహణ తదితర పనులు నిర్వహిస్తున్నారని, వీరిలో అత్యధికులు దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు చెందిన పేదలే ఉన్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి నేడు తెలంగాణ వచ్చిన తర్వాత కూడా వీరంతా నిరాదరణకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం సుదీర్ఘకాలంగా పోరాడుతున్నా ప్రభుత్వం పట్టింపులేని ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. తక్షణమే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోతూ వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటం సాగిస్తామని వాసుదేవరెడ్డి హెచ్చరించారు.

## మందాడిపల్లి సర్పంచ్‌కు పరామర్శ



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 22,(మనం న్యూస్) : మండలంలోని మాందాడిపల్లి గ్రామ సర్పంచ్ ఆరెపల్లి ఎల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారి కుటుంబాన్ని బుధవారం టీఆర్ఎస్ యువ నాయకులు వొడితెల ప్రణవ్ పరామర్శించారు.ఈయన వెంట సింగిల్ విండో చైర్మన్ కొరు సుగుణాకర్‌రెడ్డి, రాజ్‌కుమార్, కరుణాకర్, రాకేష్, సాయిక్రిష్ణ తదితరులు ఉన్నారు.

# వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## 24న శ్రీ పద్మావతీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

తిమ్మాపూర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్‌లోని శ్రీ ఆండాళ్ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 44వ అధ్యయన బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఈ నెల 28వ తేదీ వరకు కొనసాగనున్నాయి. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్దజీయరు స్వామిచే ప్రతిష్ఠించబడిన అఖిలాండకోటి బ్రహ్మాండనాయకులైన, శ్రీ ఆండాళ్ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజచిన్న జీయరు స్వామి వారి మంగళాశాసనములతో సముద్రాల పురుషోత్తమాచార్య స్వామి పర్యవేక్షణలో, గోవర్ధన వేంకటాచార్యులు, గోవర్ధన శ్రీకాంత్ ఆచార్యులు అర్చకుల ఆధ్వర్యములో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మారం జగదీశ్వర్ తెలిపారు.

**–ఆలయ నిర్మాణం... విగ్రహ ప్రతిష్టాపన...**

ఆండాళ్, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి విగ్రహాలను 1979లో పెద్దజీయర్ స్వామి స్వయంగా ప్రతిష్టించారు. ఇక్కడ స్వామి వారిని దర్శించుకుంటే తిరుమలలో దర్శనం చేసుకున్న అనుభూతి కలుగుతుంది. ప్రతి సంవత్సరం పండుగలు, ధను ర్మాసంలో ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ఫాల్గుణ మాసంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయి తీగా వస్తోంది. మానేరు తీరంలో సువిశాల విస్తీర్ణం లో కొండపై కొలువైన స్వామివారి ఆలయంలో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆధునిక అంగులతో, భక్తుల సౌకర్యార్థం సుందరంగా ముస్తాబైంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం, సాయంత్రం హోమం, పారాయణం, నిత్యపూర్ణా హుతి, బలిహరణ,





ఆరగింపు, మంత్రపుష్పం, తీర్థప్రసాద గోష్ఠి తో పాటు ప్రతి రోజు సాయంత్రం జానపద, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం సేవాకాలం, ప్రాబోధకి, తీర్థప్రసాద గోష్ఠి, 8–30 గంటలకు గరుడ పటాధివాసము, అగ్నిమథనము, అగ్నిప్రతిష్ఠ, అధివాస హోమాలు, వేద ఉపనిషత్, శ్రీమద్రామాయణ, వేంకటాచల మహాత్మ్య, సుదర్శన శతకాది పారాయణములు, నిత్యపూర్ణాహుతి, 12–05



గంటలకు ధ్వజారోహణము, గరుడబలి, ఆరగింపు, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద గోష్ఠి, సాయంత్రం 5–00 గంటలకు దేవతాహ్వానము, భేరీపూజ, హోమము, ఉపనిషత్ శ్రీమద్రామాయణ, వేంకటాచల మహాత్య సుదర్శన శతకాది స్తోత్ర పారాయణములు, నిత్యపూర్ణాహుతి, బలిహరణము, రాత్రి 7–00 గంటలకు ఎదుర్కోలు ఉత్సవము, నిత్యహోమము, వేంకటాచల మహాత్య సుదర్శన శతకాది స్తోత్ర పారాయణములు బలిహరణ, ఆరగింపు, మంత్రపుష్పం, తీర్థప్రసాద గోష్ఠిలు జరగుతాయని తెలిపారు.

శ్రీ పద్మావతీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

24వ తేదీ శుక్రవారం ఉదయం 11–00 గంటల నుండి మంచి ముత్యాల తలంబ్రాలతో 'శ్రీ పద్మా వతీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు జగదీశ్వర్ తెలిపారు. . కావున భక్తులు బ్రహ్మోత్సవ కార్యక్రమములో విశేష సంఖ్యలో పాల్గొని, తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహమునకు పాత్రులు కావాలని మారం జగదీశ్వర్, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన నిర్వహణ కమిటీ సభ్యులు సూచించారు.

## 'కంటి వెలుగు'ను ప్రారంభించిన సర్పంచ్ అంజయ్య



తిమ్మాపూర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ మేడి అంజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశ పెట్టిన కంటి వెలుగు పథకం సామాన్యులకు ఎంతో ప్రయోజనకరమన్నారు. పేద ప్రజల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ఉద్దేశం అని, అందుకే ప్రజల బాగు కోసం ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఎంతో మంది ప్రజలు డబ్బులు లేక నానా అవస్థలు పడుతూ ప్రైవేట్ హాస్పిటల్లో వేలకు వేలు ఖర్చుపెట్టి వ్యయ, ప్రయాసకు ఓర్చుకొని కంటి పరీక్ష చేయించు కోవడం ఇందువలన ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. పేదలకు ఎలాంటి భారం పడకుండా తెలంగాణ ప్రభుత్వమే ప్రతి గ్రామానికి వచ్చి కంటి వెలుగు పథకంలో కళ్లను పరిశీలించి, ఉచితంగా అద్దాలు ఇవ్వడం నిజంగా అభినందనీయమన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి లవరెడ్డి, వార్డు సభ్యులు నార్ల అశోక్, తూముల శ్రీనివాస్, పార్నంది సంపత్, కంటి వెలుగు డాక్టర్లు ప్రణీత, సౌజన్య, ఆశ వర్కర్లు ఆశోద శైలజ, బూడిద రజిత, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాంపల్లి శంకరయ్య, నాయకులు కొయ్యడ రాములు, బూడిద కిషోర్, నాంపల్లి పరశు రాములు, దుర్గం మధునయ్య, మార్క సారయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లతో...

# నిరుపేదల తల్లిదండ్రులకు అండగా కెసిఆర్

సిర్పూర్ యూ, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఎంతో మంది నిరుపేద తల్లిదండ్రులకు అండగా కెసిఆర్ నిలుస్తున్నారని ఆసిఫాబాద్ శాసనసభ్యులు ఆత్రం సక్కు పేర్కొన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ యూ మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అనేక పథకాలను అమలుచేస్తోందన్నారు. ఫించన్లతో పాటు రైతు బంధు, దళిత బంధు అందించడంతో పాటు వ్యవసాయంతో పాటు ఇతర రంగాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వం అమలుచేస్తోన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గేడం భాగ్యలక్ష్మి, జిల్లా గ్రంథాలయం చైర్మన్ కనక యాదోరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవత్‌రావు, వైస్ ఎంపిపి ఆత్రం ప్రకాష్, ఎంపిడిఓ, తహసీల్దార్, మండలంలోని



ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించి.. న్యాయవాదుల నిరసన

కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): రంగారెడ్డి జిల్లాకు చెందిన న్యాయవాది సురేందర్ పై కొంతమంది దుండగులు దాడి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు విధులు బహిష్కరించిన నిరసన తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనగిరి సతీష్ బాబు మాట్లాడుతూ దేశ విద్రోహులు అమానుషంగా కొట్టడం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులందరూ కోర్టు విధులను బహిష్కరించినట్లు తెలిపారు. పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతల వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, ఇలాంటి సంఘటనలు పలుమార్లు చోటుచేసుకుంటున్నా జరిగినా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని విమర్శించారు. రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా న్యాయవాదుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకు



రావాలని డిమాండ్ చేశారు.

## 11వ డివిజన్‌లో కొనసాగిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర



కరీంనగర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర బుధవారం కరీంనగర్‌లోని 11వ డివిజన్‌లో కొనసాగింది. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. రాహుల్ గాంధీ సందేశం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై చార్జి షీట్ కరపత్రాలు పంపిణీ చేస్తూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో చాలా ప్రాంతాల్లో అంతర్గత రోడ్లు, మురికి కాలువలు తవ్వి వదిలేయడం వల్ల ప్రజలు దుమ్ము ధూళి, గుంతలు మురికినీటితో ఇబ్బందులు పడుతున్నారన్నారు. నగరంలో ఎక్కడికెళ్లినా తవ్వి వదిలేసిన రోడ్లు, మురికి కాలువలే దర్శనమిస్తున్నాయన్నారు. ప్రధాన రహదారులు అందంగా తీర్చిదిద్దినంత మాత్రాన అభివృద్ధి జరిగినట్టు కాదని అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని కోమటిరెడ్డి పేర్కొన్నారు. నెల్లి నరేష్ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ పాదయాత్రలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం విలాస్ రెడ్డి, దన్న సింగ్, ముక్క భాస్కర్‌లతో పాటు నాయకులు షబానా మహమ్మద్, ఎగ్గడి శారద, మామిడి సత్యనారాయణ రెడ్డి, ముల్కల కవిత, సిరజొద్దిన్, అజ్మత్, నసీరుద్దీన్, బత్తిని వెంకటేశం, నాయిని జ్యోతి, కమల్, జంకుటి లక్ష్మి, లింగాల కనకమ్మ, శేహెన్షా,హనీఫ్, సొహేల్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో

# ఎందుకింత నిర్లక్ష్యం..?

### టియుడబ్ల్యు జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్



కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తోందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ప్రశ్నించారు. బుధవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట టి యు డబ్ల్యు జే ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో జర్నలిస్టులు జీవనం గడుపుతున్నారని, జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కాకపోవడం సిగ్గుచేటన్నారు. సిఎం కెసిఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు జర్నలిస్టులు, మీడియా సంస్థలపై దాడులు పెరుగుతున్నాయని ఇది భావ స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని మీడియా పై దాడులను నియంత్రించేందుకు చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన మూడు లక్షలు రూపాయల పథకంలో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని , మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలకు మీడియా కు అనుమతి ఇవ్వాలని , టోల్ గేట్ల వద్ద మీడియాకు మినహాయించి , ఆర్థికంగా వెనుకబడి ఉన్న జర్నలిస్టులకు జర్నలిస్టు బందు ఇవ్వాలని డిమాండ్ చేశారు.స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని జిల్లాలోని జర్నలిస్టులకు ప్రధానమైన ఇండ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని కోరారు. జిల్లాలోని జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె జిల్లా కోశాధికారి అడప సతీష్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిక్కాజి, రమేష్, టియుడబ్ల్యుజె జిల్లా జాయింట్ సెక్రెటరీ వినయ్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, టియుడబ్ల్యుజె జిల్లా కార్యవర్గ సభ్యులు వారణాసి శ్రీనివాస్ , సయ్యద్ సోజర్, నాయకులు మేకల శ్రీనివాస్, సురేష్ చారి, శ్రీధర్, ఐలయ్య, రాజ్‌కుమార్, రమేష్, భాస్కర్ చారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీతో పాటు ప్రజా సంఘాల బలోపేతమే లక్ష్యం

### సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి



కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): సిపిఐతో పాటు దాని అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాల బలోపేతమే లక్ష్యంగా పనిచేయడమే లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి తెలిపారు. బుధవారం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసమస్యలను గాలికి వదిలేశాయని, ప్రజాస్వామ్య వ్యవస్థలో బూర్జువా పార్టీలు రాజకీయాలను కలుషితం చేస్తున్నాయన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక మాయమాటలు చెప్పి, తీరా గెలిచాక ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారదత్తమ్ చేయడంతో పాటు ఉన్నత వర్గాలకు కొమ్ముకాస్తూ పేదలను విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజలను పట్టించుకోవడం లేదని, అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ కల్లబొల్లి మాటలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని వెంకటస్వామి ఆరోపించారు. గురువారం కరీంనగర్ లోని రెవెన్యూ గార్డెన్ లో జరగనున్న కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల ఉమ్మడి జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ హాజరుకానున్నట్లు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై మొట్ట మొదటి సారిగా కరీంనగర్ కు వస్తున్న సాంబశివరావు కు ఘనంగా స్వాగతం పలికేందుకు 300 బైక్‌లతో అల్గునూర్ నుండి భారీ ర్యాలీ నిర్వహించన్నుట్లు, కమాన్ చౌరస్తా వద్ద మహిళలు ఘనంగా స్వాగతం పలకనున్నారని ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లా జనరల్ బాడీ సమావేశంలో పార్టీతో పాటు ప్రజా సంఘాల బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలకు కూనంనేని, చాడలు దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కిన్నెర మల్లవ్వ, నాయకులు బోనగిరి మహేందర్, నలువాల సదానందం, మచ్చ రమేష్, కొట్టే అంజలి, ఉట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని

## జువ్వాడి నర్సింగరావు పాదయాత్ర



మల్లాపూర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రభుత్వం వెంటనే తెరిపించి రైతులకు, కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని చిట్టాపూర్ గ్రామం నుండి షుగర్ ఫ్యాక్టరీ వరకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో షుగర్ ఫ్యాక్టరీ తెరిపించి, చుట్టు పక్క గ్రామాల రైతులకు, ఫ్యాక్టరీ కార్మికులకు న్యాయం చేస్తామని చెప్పి, గద్దెనెక్కిన అనంతరం విస్మరించారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరచి రైతులకు కార్మికులకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను నిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి లింగారెడ్డి, చిట్టాపూర్ గ్రామ రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీమంతోత్సవాలు



తిమ్మాపూర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం గ్రామంలోని 25 మంది గర్భిణీలకు ఘనంగా శ్రీమంతోత్సవాన్ని ప్రియాంక స్వామి ఆర్థిక సహాయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొంత శ్రీనివాస్, మండల అధ్యక్షురాలు కేతిరెడ్డి వనిత-దేవేందర్ రెడ్డి, కరీంనగర్ డి.డబ్ల్యు.ఓ సబితా, గ్రామ సర్పంచ్ బొజ్జ తిరుపతిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ఎంపిటిసి సభ్యులు రమేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, ఐసిపిఎస్ రమేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రవీందర్ రెడ్డి, ఏఎన్ఎం తిరుమల, వార్డుసభ్యులు, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీలు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



కొత్తపల్లి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): జాతీయ స్థాయి భారత్ భాష భూషణ్ అవార్డు పొందిన ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్, కవి, సాహితీ వేత్త కల్వకుంట్ల రామకృష్ణను కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల చైర్మన్ డాక్టర్ ఫాతిమారెడ్డి ఘనంగా సన్మానించారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ఆయనతో పాటు పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది రామకృష్ణను సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాళ్లు ఎ.భార్గవ్, వి.నిరంజన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి 22 మనం న్యూస్ : కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జరుగుతున్న స్మారక క్రికెట్ టోర్నమెంట్కు ఆర్గనైజర్ల పిలుపుమేరకు ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మార్వో అనుపమ రావు,వైస్ ఎంపీపీ శిరీష్ విచ్చేసి నాంసంపల్లి కాల్వశ్రీరాంపూర్ జట్ల మధ్య జరిగే మ్యాచ్కు టాస్ వేసి ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ క్రీడాకారులను అభినందిస్తూ ఎటువంటి గొడవలు లేకుండా,స్నేహపూర్వకంగా క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని వారు సూచించారు. వారి వెంట వైసీపీ జూకంటి శిరీష ఉన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం కాల్వశ్రీరాంపూర్ యువత తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం తహశీల్దార్ కి వినతి పత్రం అందజేసిన అడవిశ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీతా రాణి బాలాజీ



ముత్తారం,ఫిబ్రవరి 22 మనం న్యూస్ : ముత్తారం మండలం లోని అడివిశ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో అడవిశ్రీరాంపూర్ గ్రామ ప్రజల ఇంటి నిర్మాణ అవసరాల కొరకు అడవిశ్రీరాంపూర్ గ్రామం పక్కనే ఉన్న మానేరు నది నుంచి గ్రామ ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం శాంటాక్స్ పనిచేయడం లేదు కనుక గ్రామప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఎంపీటీసీ దొడ్డ గీతా రాణి తెలుసుకొని ముత్తారం తహసీల్దార్ వరందన్కు అడవిశ్రీరాంపూర్ గ్రామానికి ఉండ్ల నిర్మాణం కోసం ఇసుక తీసుకోవడానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## బేగంపేట్ గ్రామంలో నాటుసారాయి తయారు చేసే స్థావరాలపై దాడులు



రామగిరి,ఫిబ్రవరి 22 మనం న్యూస్ : బుధవారం రోజున అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారి విజయ్ భాస్కర్రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఆర్.టుక్యా నాయక్ ఆధ్వర్యంలో రామగిరి మండలంలోని బేగం పేట్ గ్రామంలో నాటుసారాయి (గుడుంబా) తయారు చేసే స్థలాలపై దాడులు జరుపగా బేగంపేట్ అటవీ ప్రాంతంలో గుడుంబా తయారీకి ఉపయోగించు 150 లీ.బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి బేగంపేట్ గ్రామానికి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల్ని రామగిరి మండల తహశీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ జి.గురవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి దాడుల్లో ఎక్సైజ్ సిఐ జి.గురవయ్య డిటిఎఫ్ సిఐ వినోద్ రాథోడ్,మంథని ఎస్ఐ సాయిరామ్,స్టేషన్ సిబ్బంది,డిటిఎఫ్ సిబ్బంది,ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.నాటుసారాయి (గుడుంబా) తయారు చేసిన,అమ్మిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కటిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ సిఐ తెలిపారు.

# విద్యార్థులు కష్టపడి చదివితేనే భవిష్యత్

### వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్





రామగిరి,ఫిబ్రవరి 22 మనం న్యూస్ : విద్యార్థులు కష్టపడి చదివితేనే భవిష్యత్ ఉంటుందని వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్ పేర్కొన్నారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు రామగిరి మండలం సెంటినరీకాలనీ కస్తూరిబా పాఠశాలలో మోటివేషన్,పర్సనాలిటీ డెవలప్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగిరి మండల వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్ హాజరయ్యారు. అనంతరం ప్రోగ్రామ్ ఆర్గనైజర్ శ్రవణ్ విద్యార్థులకు మోటివేషన్ తదితర అంశాలపై తరగతులు నిర్వహించారు. మోటివేషన్ ,పర్సనాలిటీ, డెవలప్మెంట్ ప్రోగ్రామ్ తరగతుల ద్వారా సలహాలు,సూచనలు ఇస్తూ మంచి అవకాశాన్ని కలిపించిన పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కి విద్యార్థిని,విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెండర్ ఇక్విటీ కో ఆర్డినేటర్ అనురాధ,ఎస్వో మంజుల,అధ్యాపకులు లతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.



## దేశ నిరంతర అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోదీ కృషి

చిగురుమామిడి, ఫిబ్రవరి 22,(మనం న్యూస్) : దేశ నిరంతర అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని బజీపీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం వాసుదేవరెడ్డి, బొమ్మ శ్రీరామ్లు అన్నారు. బుధవారం ప్రజా గోస-బీజేపీ భరోసా కార్యక్రమం సుందరగిరి గ్రామంలో శక్తి కేంద్రం ఇంచార్జీ వంగర మల్లేశం ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. ఆయుష్మన్ భారత్ అనే పతకం ద్వారా నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలను అందుతున్నాయన్నారు. దేశంలో ఒక్క కుంభకోణం లేని పాలనతో బీజేపీ ప్రభుత్వం నడుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సహకారంతో బీజేపీ అధికారంలో వచ్చిన తర్వాత వెంటనే ఉచిత విద్య, వైద్యం ప్రతి పేద కుటుంబానికి అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, నియోజకవర్గ కో కన్వీనర్ జనగామ వేణుగోపాల్రావు, బీజేపీ మండలాధ్యక్షుడు దుడ్డేల లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శి పైడిపల్లి శ్రీనివాస్, బీజేపీ మండల కార్యదర్శి మిడిపెల్లి వెంకటయ్య, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ బకం సంపత్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గార్ధస సతీస, గందె రమేష్, బూత్ అధ్యక్షులు తుల్లైలా వెంకన్న, కసాబోయిన రమేష్, రెడ్డి శ్రీనివాస్, దేవులపల్లి మార్కండేయ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎం మార్ట్లో విద్యుత్ షాక్తో కార్మికుని మృతి



కరీంనగర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): నగరంలోని శ్రీశైల మల్లికార్జున మార్టులో విద్యుత్ షాక్కు గురై కార్మికుడు మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసు కుం ది. మృతుని బంధువులు కథనం మేరకు.. నగరంలోని జ్యోతినగర్ ప్రాంతంలో ఉన్న శ్రీశైల మల్లికార్జున మార్టులో బీహార్ రాష్ట్రానికి చెందిన అర్జున్ అనే యువకుడు పని చేస్తున్నాడు. బుధవారం విధుల కు హాజరైన యువకుడు రోజువారీ పనుల్లో భాగంగా దుకాణం ఎదురుగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృత్యువాతపడ్డాడు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని తమకు న్యాయం చేయాలని దుకాణం ముందు ఆందోళనకు దిగారు.

## అనారోగ్యంతో కన్నుమూసిన నాంపెల్లి రాజేశ్వరి

### అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోసిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్



రామగిరి,ఫిబ్రవరి 22 మనం న్యూస్ : సింగరేణి ప్రభావిత గ్రామమైన రామగిరి మండలం సింగిరెడ్డిపల్లి గ్రామంలోని నిర్వాసితులకు న్యాయం జరిగేలా పోరాటం చేసిన నాంపెల్లి రాజేశ్వరి(కుమ్మరి) అనార్యోగంతో కన్నుమూశారు. 2009 నుంచి గ్రామంలోని నిర్వాసితులకు పరిహారం అందించాలని,సరైన న్యాయం చేయాలంటూ అప్పటి ప్రభుత్వం,పాలకులపై పోరాటం చేశారు. పరిహారం చెల్లించకుంటే ప్రాణత్యాగం చేస్తామంటూ వాటర్ ట్యాంక్ ఎక్కిన రాజేశ్వరి పోరాట పటిమను గుర్తించిన అప్పటి ప్రభుత్వం వెంటనే సింగిరెడ్డిపల్లి ఇండ్లకు సంబంధించిన పరిహారం చెల్లించారు. కానీ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు పోరాటం అపనంటూ దీక్షబూనిన రాజేశ్వరి గ్రామస్థులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోసం మళ్లీ పోరాటం మొదలుపెట్టింది. అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధుకర్తో కలిసి సింగరేణి భవన్ ముట్టడిలో కీలకపాత్ర పోషించగా, రాజేశ్వరి పోరాట ఫలితంగా ప్రభుత్వం,సింగరేణి సంస్థ ఇటీవలనే సర్క్యులర్ జారీ చేసింది. కాగా గత రెండుమాసాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజేశ్వరి బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ హుటాహుటీన సింగిరెడ్డిపల్లికి వెళ్లి ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ముందుగా రాజేశ్వరి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని రాజేశ్వరి పాడే మోశారు. అనంతరరం రాజేశ్వరి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆనాడు సింగరేణి నిఆర్వసీతుల ఫక్షాన పోరాటం చేసి పరిహారం ఇప్పించిన రాజేశ్వరి పోరాటస్ఫూర్తిని స్మరించుకుంటూ గ్రామస్థులు కన్నీటి పర్వంతమయ్యారు.

## బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ బీమా డబ్బుల పంపిణీ



రామగిరి,ఫిబ్రవరి 22 మనం న్యూస్ : బుధవారం రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రామగిరి మండల అధ్యక్షుడు శెంకేశి రవీందర్,స్థానిక సర్పంచ్ పాశం ఓదెలు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సభ్యత్వ బీమా పంపిణీ చేయడం జరిగింది. కొక్కుల స్వామి ప్రమాదవశాత్తు మరణించగా రెండు లక్షల రూపాయలు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా అతని కుటుంబానికి అందజేయడం జరిగింది. కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఒకవేళ ప్రమాదంలో మరణిస్తే బీమా కల్పించే విధానం బిఆర్ఎస్ పార్టీ కుటుంబాలకు అండగా ఉంటుందని భీమా డబ్బులు రావడానికి కారణమైన సీఎం కేసీఆర్ కి ,మరియు బిఆర్ పి పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్,గ్రామ ఉపసర్పంచ్ కలవేన సంపత్;వార్డు సభ్యులు పోట్ల సతీష్,కలవేన రమేష్,గ్రామపార్టీ అధ్యక్షుడు కాదాసి రమేష్;నాయకులు పుల్లెల కిరణ్,ఉగ్గ కుమార్,కలవేన సది,పుల్లెల సురేష్,కన్నూరి కైలేష్,యూత్ అధ్యక్షుడు వేముల ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులు ఈ-శ్రమ్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి

### జిల్లా కార్మిక శాఖ అధికారి రఫీ

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరూ ఈ-శ్రమ్ లో పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కార్మిక శాఖ అధికారి రఫీ తెలిపారు. జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు ఈ-శ్రమ్ నమోదు కార్యక్రమాన్ని జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథంతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ ఈపీఎఫ్, ఈఎస్ఐ లేని ప్రతి ఒక్కరూ ఈ శ్రమ్ లో నమోదు కావచ్చని తెలిపారు. ఈ శ్రమ్‌లో చేరిన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వపరంగా అనేక ప్రయోజనాలు కల్పిస్తున్నారని చెప్పారు. ప్రమాదవశాత్తు మృతిచెందినా, శాశ్వతంగా అంగవైకల్యం కలిగిన వారికి 2లక్షల రూపాయల బీమా, పాక్షిక అంగవైకల్యం కలిగితే లక్ష రూపాయల బీమా ఉచితంగా అందిస్తూనే ఇతర ప్రయోజనాలు కల్పిస్తారన్నారు. ఈశ్రమ్ పోర్టల్లో చేరిన ప్రతీ అసంఘటిత కార్మికుడికి 12అంకెలు గల ప్రత్యేక గుర్తింపు కార్డు యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ నెంబరు ఇస్తారని తెలిపారు. ఈ కార్డుతో ప్రభుత్వం అందించే అన్నిరకాల సహాయం, సామాజిక భద్రత పథకాలు, సంక్షేమ పథకాలు అందుతాయని వివరించారు. 16 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయసుగల పిఎఫ్, సిఎస్ఐ లేని ప్రతి ఒక్కరు దీనికి అర్హులని, దీనికి సంబంధించిన సమాచారం కోసం 14434 నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ఈ-శ్రమ్‌లో జర్నలిస్ట్ లు సహా అసంఘటిత రంగాలలో పని చేస్తున్న వారిని చేర్పించేందుకు జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు రఫీ చెప్పారు. జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం మాట్లాడుతూ జర్నలిస్ట్ లను ఈ



శ్రమ్ లో నమోదు చేసేందుకు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ పాలకవర్గం ఇలాంటి కార్యక్రమం చేపట్టడం ఆహ్వానించదగ్గదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టు అందరూ ఈ శ్రమ్ లో నమోదు కావాలని సూచించారు. జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరినీ ఈ శ్రమ్ లో నమోదు అయ్యేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారు కొత్తగా ఈ- శ్రమ్ లో నమోదైన వారికి కార్డులు అందజేశారు. ఈ-శ్రమ్ ప్రచార కరపత్రాలను గోడపత్రికలను ఆవిష్కరించారు.

# తడి పొడి పద్ధతిలో వరి సాగు రైతులకు మేలు



జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): తడి పొడి పద్ధతిలో వరి సాగు చేయడం వల్ల రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని, దీని ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని క్లస్టర్ అధికారి కొండల్ రెడ్డి అన్నారు. బుధవారం జమ్మికుంట మండలం మడిపల్లి రైతు వేదికలో సిసిఎక్స్ పద్మపాని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తడి పొడి వరి సాగు నీటి యాజమాన్యం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలంలో నీరు పెట్టడం ఆరబెట్టడం పద్ధతులను అవలంబించడం ద్వారా వరి సాగులో 15 నుండి 30 శాతం నీటి వినియోగం తగ్గుతుందని తెలిపారు. వాతావరణ కాలుష్య కారకమైన కార్బన్ మీథేన్ వాయువు విడుదల ఈ పద్ధతిని అవలంభించడం వల్ల తగ్గుతుందన్నారు. ఈ విధానంలో వరి సాగు చేయడం ద్వారా వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది వరి చేను కింద పడకుండా బలంగా ఉంటుందని చీడపీడల బెడద తగ్గుతుందని తెలిపారు.రైతులు సరియైన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు, ఏఈఓ రాంప్రసాద్, కో-ఆర్డినేటర్ దేవరావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గణాంకశాస్త్రంతో మానవ జీవితం ముడిపడి ఉంది

### శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వరప్రసాద్

కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): గణాంక శాస్త్రంతో యావత్ మానవాళి జీవితం ముడిపడి ఉందని శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వరప్రసాద్ అభిప్రాయం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని జాతీయ గణాంక కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎస్సారార్ కళాశాలలో నిర్వహించిన క్విజ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నగరంలోని పలు డిగ్రీ కళాశాలల విద్యార్థులకు క్విజ్ కార్యక్రమం నిర్వహించగా, ప్రథమ బహుమతి తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు లభించగా, ఎస్సారార్ కళాశాల విద్యార్థులకు ద్వితీయ బహుమతి, అపూర్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ గణాంక కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ కుమారి శివ పార్వతి రెడ్డి మాట్లాడుతూ గణాంక కార్యాలయ ప్రచారం, అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో క్విజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గణాంకాలు, ఆర్థిక శాస్త్ర రంగంలో ఉపాధి అవకాశాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ ప్రణాళికలకు సర్వేలు ఉపయోగపడతాయన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస చారి ఈ సందర్భంగా గణాంకాల విశిష్టతను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యన్ఎస్ఓ ఇంచార్జి శ్రీనివాస రావు, సుధాకర్, పట్నాయక్, సునీల్ నేడి, ప్రభాకర్, రాజేష్, నవీన్, విశాల్, కెఎస్.అనంతాచార్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

### చిగురుమామిడి ఎస్ఐ సుధాకర్



చిగురుమామిడి, ఫిబ్రవరి 22,(మనం న్యూస్) : అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని చిగురుమామిడి ఎస్ఐ సుధాకర్ అన్నారు. మండలంలోని ఇందుర్తి వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు జరిపి అక్రమంగా ఇసుకు తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జరిపితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుర్తి వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేసిన రెండు ట్రాక్టర్ల యాజమానులు శ్రీనివాస్, సంతోష్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన సుడా చైర్మన్



తిమ్మాపూర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చు నూర్ గ్రామ సర్పంచ్ నర్మేట వసంత వీరయ్య, వారి కుమారుణ్ణి సుడా చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి.రామకృష్ణారావు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితుల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు శాతరాజు యాదగిరి, తదిత రులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ ప్రారంభించిన ఎంపిపి మమత



జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): గొర్రెలు, మేకల్లో నట్టల నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తోన్న మందుల పంపిణీ కార్యక్రమాన్ని జమ్మికుంట మండలం పెద్దంపల్లి, జగ్గయ్యపల్లి గ్రామాల్లో ఎంపిపి దొడ్డె మమతా ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న నట్టల నివారణ మందులు వేసి వాటి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు ఇల్లందుల అన్నపూర్ణ-రామరాజు, కనపర్తి వంశీధర్ రావు, పశువైద్యాధికారి ప్లవన్ మజుందార్ తదితరులు పాల్గొన్నారు.